# ఆచరణాత్మక జ్ఞానానికి వేదాలు.. తాత్త్విక బోధనకు ఉపనిషత్తులు

**నాగరికత ప్రారంభం నుంచి సంప్రదాయాలు తరతరాలుగా కొనసాగుతూనే ఉన్నాయి. సంప్రదాయాల్లో సంస్కరణలు జరుగుతుండటంతో జ్ఞానం వికసిస్తూ వస్తుంది. ప్రస్తుత ఆధునిక సమాజం అవసరాలకు అనుగుణంగా దేశపు గొప్ప మేధో వారసత్వాన్ని సంరక్షించడం చాలా ముఖ్యం. ఈ నేపథ్యంలో భారత జ్ఞాన వ్యవస్థ గురించి సంక్షిప్తంగా..**

## గ్రూప్-1 ప్రత్యేకం
### జనరల్ ఎస్సే



వారసత్వ సంపదగా భారతీయ జ్ఞాన వ్యవస్థ

- జాతీయ విద్యా విధానం-2020 విద్యా సంస్థల పాఠ్యాంశాల్లో ఐకేఎస్ (ఇండియన్ నాలెడ్జ్ సిస్టమ్)ను భాగంగా చేర్చడాన్ని ప్రోత్సహించేందుకు సమగ్ర రూపాన్ని కల్పించింది. ఇది విద్యాభ్యాసానికి సంపూర్ణమైన సమగ్ర విధానాన్ని రూపొందించడంలో దాని ప్రాముఖ్యతను తెలియజేస్తుంది.
- కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ 2020, అక్టోబర్‌లో న్యూఢిల్లీలోని అఖిల భారత సాంకేతిక విద్యా మండలి ప్రధాన కార్యాలయంలో భారతీయ జ్ఞాన వ్యవస్థ పరంపర విభాగాన్ని ఏర్పాటు చేసింది.
- వివిధ సంస్థల్లో ఐకేఎస్ అనేక కేంద్రాలను ఏర్పాటు చేశారు.
- ఈరోజుల్లో ప్రపంచం మొత్తం ఒక భూ గ్రామంగా మారడంలో భారతీయులు అన్ని రకాల విజ్ఞానానికి సహకరిస్తున్నారు.
- భారతీయ విజ్ఞానం అనే పదానికి ఒక ప్రత్యేకత ఉంది. ఇది ప్రాచీన కాలం నుంచి భారత ఉపఖండంలో నిరంతర జ్ఞాన ప్రవాహాన్ని సూచిస్తుంది.
- విశిష్ట లక్షణం ఏమిటంటే భారతీయ జ్ఞానం ఒక వ్యక్తి సమగ్ర వికాసాన్ని, భౌతిక, ఆధ్యాత్మిక జీవితానికి సరిపోయేలా చేస్తుంది.
- విష్ణు పురాణం 'సా విద్యా యా విముక్తయే' అని చెబుతుంది. తద్వారా జ్ఞానం ఉద్దేశాన్ని బాధలు, బంధాల నుంచి విముక్తి అని నిర్వచిస్తుంది.
- ఈశావాస్యోపనిషత్తులో ఆధ్యాత్మిక జ్ఞానానికి విద్య అని పేరు పెట్టారు. భౌతిక జ్ఞానాన్ని అవిద్య అని అంటారు. అవిద్య అనే పదాన్ని విద్యకు ప్రతిరూపంగా ఉపయోగించారు.
- ఉపనిషత్తుల తత్వశాస్త్రం ప్రకారం భౌతిక పదం నిజమైంది కాదు. అందువల్ల భౌతిక జ్ఞానం ముఖ్యమైనది అయినప్పటికీ విద్య కాదు.
- భౌతిక జ్ఞానానికి అవిద్య అని పేరు పెట్టినప్పటికీ ఈశావాస్యోపనిషత్ విద్య, అవిద్య రెండింటినీ తప్పక అభ్యసించాలని సూచించింది.
- జ్ఞాన రూపం ఒకవైపు చూస్తే ప్రమాదకరమని, భౌతిక జ్ఞానాన్ని విస్మరించి ఆధ్యాత్మిక జ్ఞానంపై దృష్టి పెట్టడం మరింత ప్రమాదకరమని నొక్కి చెబుతుంది.
- భౌతిక జ్ఞానం సాయంతో మానవులు ప్రాపంచిక జీవితాన్ని గడపాలని, ఆధ్యాత్మిక జ్ఞానం సాయంతో అమర స్థానాన్ని పొందాలని సూచిస్తుంది.
- ముండక ఉపనిషత్తు విద్యను 'పరా విద్య' అని, అవిద్యను 'అపర విద్య' అని నిర్వచిస్తున్నది.
- ప్రాచీన భారతీయులు లిఖిత రూపంలోని జ్ఞానంపై మాత్రమే ఆధారపడలేదు. లిఖిత రూపంలో ఉన్న గ్రంథాల్లో వేదాలే పురాతన జ్ఞాన గ్రంథాలు.
- సంస్కృతంలో వేదం అంటే జ్ఞానం. అందువల్ల జ్ఞానానికి వేదం ఆదర్శం కాగా ఏ జ్ఞానమైనా వేదంలో ఒక భాగంగానే గుర్తించేవారు.
- పండితుల పరంగా వేద జ్ఞానం నాలుగు వేదాల రూపంలో నమోదు చేశారు. అవి రుగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణ వేదం.
- వీటికి తోడుగా నాలుగు ఉప వేదాలున్నాయి. అవి.. ఆయుర్వేదం (వైద్యంపై అధ్యయనం), ధనుర్వేదం (విలువిద్యపై అధ్యయనం), గాంధర్వవేదం (ప్రదర్శన కళల అధ్యయనం), శిల్ప వేదం (వాస్తుశిల్పంపై అధ్యయనం).
- వేదాలు తాత్వికమే గాక ఆచరణాత్మక జ్ఞానాన్ని కలిగి ఉంటాయి.
- ఉపనిషత్తులు తాత్విక బోధనలపై దృష్టి పెడతాయి.
- వేదాల భావాన్ని సరళమైన భాషలో వివరించడానికి పురణాలను రాశారు. వాటికి ఐదు లక్షణాలు ఉన్నాయి. అవి: విశ్వసృష్టి, దాని విధ్వంసం, పునర్నిర్మాణం, దేవతల, పితృ దేవతల వంశావళి, మన్వంతరాలతో కొలిచే కాలాలను రూపొందించిన మునుల పాలన, రాజుల, జాతుల చరిత్ర.
- వైదిక సంప్రదాయం నుంచి 18 పురాణాలు, 18 ఉప పురాణాలు, జైన సంప్రదాయం నుంచి మూడు పురాణాలు ఉన్నాయి.
- పురణాల్లో ఔషధం, యోగ, సంగీతం, గణిత శాస్త్రాలతోపాటు ప్రవర్తనా నియమావళి వంటి అనేక ఆసక్తికరమైన జ్ఞాన రూపాలు ఉన్నాయి.
- లోతైన తాత్విక, శాస్త్రీయ ఆలోచనల బీజాలు కథల రూపంలో ఉన్నాయి. ఉదా: బ్రహ్మావైవర్త పురాణంలో రేవతికి (శ్రీకృష్ణుడి సోదరుడు బలరాముని సతీమణి) సంబంధించిన ఆసక్తికరమైన కథ ఉంది.
- రేవతికి తగిన వరుడి కోసం అన్వేషించేందుకు ఆమె తండ్రి అయిన రాజు కాకుద్మి బ్రహ్మాలోకంలో బ్రహ్మను కలవడానికి వెళ్లారు. వారు వెళ్లే సమయానికి బ్రహ్మ తన సభలో గాంధర్వ గాన కచేరీలో ఉన్నారు. దీంతో బ్రహ్మను కలిసి విషయం వివరించేందుకు వేచి ఉండాల్సి వచ్చింది.
- కచేరి తర్వాత కకుద్మి తాను వచ్చిన పని గురించి బ్రహ్మకు తెలియజేశాడు. అప్పుడు బ్రహ్మ నవ్వుతూ వారు బ్రహ్మలోకంలో గడిపిన కొద్దిక్షణాల కాలంలోనే భూలోకంలో కొన్ని లక్షల సంవత్సరాలు గడిచాయని చెప్పాడు.
- మరొక నూతన యుగం (ద్వాపర యుగం) ప్రారంభమైందని చెప్పాడు.
- ఆధునిక కాలంలో భారతీయ జ్ఞానం మరింత సందర్భోచితంగా మారింది. మానవుల శారీరక, మానసిక క్షేమం అనే నినాదంతో 2015 నుంచి జూన్ 21ని అంతర్జాతీయ యోగ దినోత్సవంగా జరుపుకొంటున్నారు.
- క్రిమిసంహారక మందుల వల్ల కలిగే నష్టాలను గ్రహించిన రైతులు ఇప్పుడు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపుతున్నారు.
- నిరాడంబర జీవనశైలిపై కొత్త ఆసక్తి ప్రారంభమైంది.
- సంప్రదాయ భవనాల నమూనాలకూ ప్రాధాన్యం పెరుగుతుంది.
- వైదిక నాగరికతకు కాలపట్టికలను కేటాయించడం చాలా కష్టం.
- వేద జ్ఞానాన్ని ఒక తరం వారు తమ తర్వాత తరానికి మౌఖికంగా బోధించేవారు.
- పురాణాల్లో చెప్పిన యుగ వ్యవస్థ ప్రకారం కలి యుగం క్రీ.పూ. 3102లో ప్రారంభమైంది.
- దీనికి ముందు ద్వాపర యుగం ఉంది. ఇది 8,64,000 సంవత్సరాల పాటు కొనసాగింది. అంతకుముందు త్రేతాయుగం 12,96,000 సంవత్సరాలు కాగా మరింత ముందుకు వెళ్తే సత్యయుగం 17,28,000 సంవత్సరాలు.
- ఇది ఆధునిక చరిత్రకారుల దృక్కోణానికి విరుద్ధం. వేద నాగరికత కొన్ని వందల లేదా కొన్ని వేల సంవత్సరాల పురాతనమైంది కాదు. అది కొన్ని మిలియన్ల సంవత్సరాల నాటిది.
- ఆధునిక చరిత్రకారుల ప్రకారం వేద నాగరికత సుమారు క్రీ.పూ.1500లో ప్రారంభమైంది.
- సింధులోయ నాగరికత క్రీ.పూ. 3300లో ప్రారంభమైంది.
- అనేక ఆధునిక చరిత్రకారులు సింధులోయ నాగరికతను పూర్వపు వేద నాగరికతగా పరిగణించడంతో చర్చనీయాంశమైంది.
- పురణాలను క్రీ.పూ. 4వ శతాబ్దం నుంచి 11వ శతాబ్దం వరకు నమోదు చేశారు.
- మూల గ్రంథాలకు అనేక పాఠాంతరాలు ఉన్నందున వాటిలో కొన్ని వక్రీకరించిన వచనాలు ఉన్నాయన్న ఆరోపణలు ఉన్నాయి.
- బ్రిటిష్ వారి విద్యా విధానం వల్ల పురాణాల అధ్యయనం క్షీణించింది. ఫలితంగా అసంపూర్ణమైన కచ్చితమైన జ్ఞానం కారణంగా కొన్ని అపోహలు ఉన్నాయి. ఉదా: పురాణాలు వర్ణ వ్యవస్థ గురించి మాట్లాడతాయి. అయితే ఇది పని మీద ఆధారపడి ఉంటుంది.
- పని, విద్య, భద్రత, వ్యాపారం, సేవగా వర్గీకరించారు.
- వివిధ ద్వీపాల్లో బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్య, శూద్ర అనే నాలుగు వర్ణాలను వేర్వేరు పేర్లతో పిలుస్తారని పేర్కొన్నారు.
- కూర్మ పురాణం ప్రకారం లక్షద్వీప్‌లో వారికి వరుసగా ఆర్యక్, కురవ్, విదాశ్, భావి అని పేరు పెట్టారు.
- కుశ్ ద్వీప్‌లో వారిని వరుసగా ద్రవిడ్, సుశిమాన్, స్నేహ, మందే అని పిలుస్తారు. పురాణాల రచయితలు మొత్తం ప్రపంచంలో సామాజిక నిర్మాణాన్ని నిష్పాక్షిక పద్ధతిలో రాతపూర్వకంగా మార్చడానికి ప్రయత్నించారని ఇది సూచిస్తుంది.
- వేద నాగరికతతో విభేదించే అగ్ని ఆచారాలపై నమ్మకం లేని అనేక సమాంతర సంస్థలు ఉన్నాయి. రెండు ప్రముఖ మార్గాలు జైనమతం, బౌద్ధమతం.
- ఆధునిక చరిత్రకారులు జైనమతాన్ని వర్ధమాన మహావీరుడు ప్రారంభించాడని పేర్కొంటున్నారు. అయితే జైన సంప్రదాయం ఈ ఆలోచనను అంగీకరించడం లేదు.
- వారి విశ్వాసం ప్రకారం జైనమతం వైదిక నాగరికత అంత పురాతనమైనది. బౌద్ధమతం కూడా చాలా పురాతనమైనది. అయినప్పటికీ ఆధునిక చరిత్రకారుల ప్రకారం గౌతమ బుద్ధుడు స్థాపించాడు.
- జైనం, బౌద్ధం భారతీయ విజ్ఞాన వ్యవస్థల్లో ప్రధాన వాటాదారులుగా ఉన్నాయి. ఇవే కాకుండా అనేక ఇతర జ్ఞాన ప్రవాహాలూ ఇక్కడ ఉన్నాయి.
- చరక సంహిత, సుశ్రుత సంహిత వంటి గ్రంథాలు శరీర నిర్మాణ శాస్త్రం, రోగ నిర్ధారణ, వ్యాధి నిర్వహణ పద్ధతుల వంటి వివిధ అంశాలపై చర్చిస్తాయి.
- సిద్ధ వైద్య విధానం తమిళనాడులో ప్రారంభమైంది. ఇది శరీరం, మనస్సు, ఆత్మ మధ్య సామరస్యాన్ని కొనసాగించడంపై దృష్టి సారించే మరొక భారతీయ ఆరోగ్య విధానం.
- ఇది మూలికలు, ఖనిజాల వినియోగాన్ని నొక్కి చెబుతుంది. భరత ముని రచించిన నాట్య శాస్త్రం వివిధ ప్రదర్శన కళలు, నృత్యం, నాటకం, సంగీతంపై సమగ్రమైన గ్రంథం.
- ఇది మతపరమైన ఇతివృత్తాలు, రూపక భావనలను ప్రతిబింబించే కళ, శిల్పాలు, చిత్రలేఖనాలు ఆలయ నిర్మాణ భావనలను పరిచయం చేస్తుంది.
- నిర్దిష్టమైన జాతులు, తెగలవారు మాట్లాడే భాషల్లో చాలా వరకు భారతీయ జ్ఞానం ఇమిడి ఉంది. అందువల్ల ఐకేఎస్‌కు సంస్కృతం మూల గ్రంథాలు మాత్రమే పూర్తి ఆధారం కాదని గట్టిగా చెప్పవచ్చు.
- దేశంలో ఇండోటిబెటన్ భాషలతో సహా అనేక రకాల భాషలు ఉన్నాయి. ఇవి అసోంతో పాటు దేశంలోని ఈశాన్య భాగంలో ఉన్న ఇతర రాష్ట్రాల్లో సజీవంగా ఉన్నాయి.
- అసోం చరిత్రకెక్కిన ఇత్తడి, కంచు తదితర లోహాలను కరిగించి పోతపోసే లోహపు పనులకు ప్రసిద్ధి చెందింది.
- ముఖ్యంగా హజో, సర్తేబారీ వంటి ప్రాంతాల్లో పట్టుపై నేత వస్త్రాలకు ప్రసిద్ధి చెందింది.
- అంబారీ, గువాహటిలోని పింగాణీ పోతల సంప్రదాయాలు దేశంలో పురాతనమైనవి. మేఘాలయలోని షిల్లాంగ్‌లో ఇనుము, పింగాణీ పోతల సాంకేతికత సుమారు మూడు వేల ఏళ్లకు పైగా పురాతనమైందని అంచనా వేస్తున్నారు.
- దురదృష్టవశాత్తు తూర్పు ఈశాన్య భారత్‌లోని తయారీ పరిశ్రమల వారసత్వంపై ఉల్లేఖనలు పరిమితమైన స్థాయిలో ఉన్నాయి.
- ఐకేఎస్ ఔచిత్యాన్ని నిర్ధారించడానికి, విద్యా సంస్థలు, పండితులు, అభ్యాసకులతో కలిసి ప్రస్తుత సవాళ్లను పరిష్కరించే మార్గంలో భాగంగా పురాతన జ్ఞాన పరంపరలతో సమన్వయపరచడం చాలా అవసరం.
- ఈ పునరుజ్జీవన ప్రక్రియ తప్పనిసరిగా సైద్ధాంతిక చర్చలకు అతీతంగా ఉండాలి. గ్రంథాలు, మౌఖిక సంప్రదాయాలు, ఆచారాల వంటివి వివిధ రూపాల్లో ఉన్న విస్తారమైన జ్ఞానాన్ని లిఖితరూపంలోకి మార్చడానికి, వాటిని సంరక్షించడానికి ఆచరణాత్మక ప్రయత్నాలు చేపట్టాలి.
- ఈ జ్ఞానాన్ని జాబితాలుగా వర్గీకరించి భవిష్యత్ తరాలకు అందుబాటులో ఉండేలా చేయడానికి పరిశోధనలు నిర్వహించాలి.
- స్థిరమైన అభివృద్ధికి, ఆరోగ్య సంరక్షణ, వ్యవసాయం, సాంకేతికత వంటి రంగాలకు ఐకేఎస్ ఎలా దోహదపడుతుందో అన్వేషించడానికి శాస్త్రాల మధ్య సమన్వయ సాధన విధానాలు చాలా అవసరం.
- సమాజంలోని అన్ని వర్గాల ప్రయోజనం చేకూర్చే నిరంతర పరస్పర సహకార ప్రక్రియ అని నిర్ధారించడానికి ప్రభుత్వం, విద్యా సంస్థలు, స్థానిక సంఘాలు కలిసికట్టుగా పని చేయాలి.

'యోజన' సౌజన్యంతో..

## విద్య, ఉద్యోగ సమాచారం

### ఇండ్‌బ్యాంక్‌లో...
**ఇండియన్ బ్యాంక్ అనుబంధ సంస్థ ఇండ్‌బ్యాంక్‌లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- మొత్తం ఖాళీలు: 6
- పోస్టులు: డీలర్ ఫర్ స్టాక్ బ్రోకింగ్ టెర్మినల్స్
- అర్హతలు: డిగ్రీ ఉత్తీర్ణతతో పాటు ఎన్ఐఎస్ఎం సర్టిఫికేషన్స్ ఉండాలి
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- చివరితేదీ: మార్చి 1
- వెబ్‌సైట్: www.indbank.online.com

### సీఈఈఆర్ఐలో...
**సీఎస్ఐఆర్- సెంట్రల్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సీఈఈఆర్ఐ)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- మొత్తం ఖాళీలు: 7
- పోస్టులు: జూనియర్ సెక్రటేరియట్ అసిస్టెంట్
- విభాగాలు: జనరల్, ఫైనాన్స్ అండ్ అకౌంట్స్, స్టోర్ అండ్ పర్చేజ్
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: మార్చి 12
- వెబ్‌సైట్: https://ceeri.res.in

### బెల్‌లో...
**పంచకులలోని భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (బెల్)లో కింది ఖాళీల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- మొత్తం ఖాళీలు: 57
- పోస్టులు: సీనియర్ అసిస్టెంట్ ఇంజినీర్, ట్రెయినీ ఇంజినీర్, ప్రాజెక్ట్ ఇంజినీర్
- దరఖాస్తు: వెబ్‌సైట్‌లో
- వెబ్‌సైట్: www.bel-india.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం
- గ్రూప్స్: తెలంగాణ ఉద్యమ చరిత్ర, ఇంటర్ మ్యాథ్స్ మోడల్ పేపర్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# 'జంగల్ బచావో ఉద్యమం' ఏ రాష్ట్రంలో ప్రారంభమైంది?

**అడవులు (ఫిబ్రవరి 01 తరువాయి)**

**34. కింది వాటిలో సరైనది గుర్తించండి?**
1. 'కింగ్ ఆఫ్ ఫారెస్ట్' అని పిలిచే కలప- టేకు
2. 'గ్రీన్ గోల్డ్' పేదవాడి కలపగా పిలిచేది- వెదురు
3. భూ ఉపరితలంపై అత్యంత వేగంగా పెరిగే వృక్షం- యూకలిప్టస్
4. అత్యంత ఎత్తు పెరిగే వృక్షం - రెడ్‌వుడ్

1. ఎ, బి 2. బి, సి, డి
3. ఎ, సి 4. ఎ, బి, సి, డి

**35. జతపరచండి.**
1. 'డాల్ బెల్జియా' అనే వృక్షజాతి — ఎ. సాలిక్స్
2. రైల్వే స్లీపర్స్ తయారీకి వినియోగించే కలప — బి. సిల్వర్ పర్
3. క్రీడాకారుల ఆటవస్తువుల తయారీకి వినియోగించే కలప — సి. ఎర్రచందనం
4. అగ్గి పుల్లల తయారీకి ఉపయోగించే కలప — డి. సాల్వే

1. 1-సి 2-డి 3-ఎ 4-బి 2. 1-ఎ 2-బి 3-సి 4-డి
3. 1-డి 2-సి 3-బి 4-ఎ 4. 1-బి 2-సి 3-ఎ 4-డి

**36. 1982లో దేశంలో 'జంగల్ బచావో ఉద్యమం' ఏ రాష్ట్రంలో ప్రారంభమైంది?**
1. ఉత్తర ప్రదేశ్ 2. హిమాచల్ ప్రదేశ్ 3. బీహార్ 4. గుజరాత్

**37. జతపరచండి.**
1. చంద్ర ప్రభ వన్యమృగ సంరక్షణ కేంద్రం — ఎ. జోర్హాట్ (అసోం)
2. జిమ్ కార్బెట్ నేషనల్ పార్క్ — బి. శ్రీనగర్
3. డచిగాం వన్యమృగ సంరక్షణ కేంద్రం — సి. నైనిటాల్
4. కజిరంగా నేషనల్ పార్క్ — డి. వారణాసి

1. 1-డి 2-బి 3-సి 4-ఎ 2. 1-డి 2-సి 3-బి 4-ఎ
3. 1-ఎ 2-బి 3-సి 4-డి 4. 1-సి 2-డి 3-ఎ 4-బి

**38. కింది వాటిలో సరైన జతను గుర్తించండి?**
1. జాతీయ పులుల దినం - జూలై 29
2. దేశంలోని మొత్తం టైగర్ అభయారణ్యాల సంఖ్య-50
3. 2019-జూలై -29 నాటి నివేదిక ప్రకారం దేశంలోని పులుల సంఖ్య -2967
4. దేశంలోని అత్యధిక పులుల సంఖ్య కలిగిన రాష్ట్రం - మధ్యప్రదేశ్ 526

1. ఎ, సి 2. ఎ, బి, డి 3. ఎ, బి, సి, డి 4. బి, డి

**39. ఇండియన్ ఫారెస్ట్ స్టేట్ రిపోర్ట్ ప్రకారం దేశంలో 2015 నుంచి 2017 వరకు పెరిగిన అడవుల శాతం?**
1. 20 శాతం 2. 0.20 శాతం
3. 0.06 శాతం 4. 0.25 శాతం

**40. దేశంలో అతిపెద్ద టైగర్ రిజర్వ్ ప్రాంతం ఏది?**
1. జిమ్ కార్బెట్ నేషనల్ పార్క్
2. రాజీవ్‌గాంధీ టైగర్ ప్రాజెక్ట్
3. కన్హా నేషనల్ పార్క్
4. గిండి నేషనల్ పార్క్

**41. జతపరచండి.**
1. ప్రాణహిత అభయారణ్యం — ఎ. భద్రాద్రికొత్తగూడెం
2. కిన్నెరసాని అభయారణ్యం — బి. మెదక్ సంగారెడ్డి
3. మంజీర అభయారణ్యం — సి. మంచిర్యాల

1. 1-సి 2-బి సి-ఎ 2. 1-బి 2-సి 3-ఎ
3. 1-ఎ 2-బి 3-సి 4. 1-ఎ 2-సి 3-బి

**42. దేశంలో గ్రీన్-డే ను ఎప్పుడు నిర్వహిస్తారు?**
1. జూలై-12 2. జూలై-21 3. జూలై-15 4. జూన్-15

**43. తెలంగాణ ఫారెస్ట్ అకాడమీ ప్రచురించే మాస పత్రిక?**
1. వనజ్ఞాని 2. వన సంరక్షణి
3. వనజ్ఞాపిక 4. వనదీపిక

**44. కింది వాటిలో సరికానిది ?**
1. దేశంలోని ఏనుగు రిజర్వుల సంఖ్య- 32
2. ప్రపంచ ఏనుగుల దినోత్సవం - ఆగస్టు 12
3. కేంద్ర ప్రభుత్వం ఏనుగుల రక్షణ కోసం చేపట్టిన కార్యక్రమం 'గజ్ యాత్ర'
4. దేశంలో ఏనుగులు కలిగిన రాష్ట్రాల సంఖ్య-16

**45. ప్రపంచ వన్యప్రాణి దినోత్సవం ఎప్పుడు నిర్వహిస్తారు?**
1. మార్చి - 20 2. మార్చి - 3
3. జూన్ - 5 4. మే - 3

**46. కింది వాటిలో సరైనవి?**
1. ప్రపంచ పర్యావరణ దినోత్సవం జూన్-5
2. మొదటిసారి ప్రపంచ పర్యావరణ దినం- 1972లో (స్టాక్‌హోం) ప్రకటించారు
3. 2019 ప్రపంచ పర్యావరణ దినోత్సవం - బీట్ ఎయిర్ పొల్యూషన్
4. పైవన్నీ సరైనవి

**47. సరికాని జతను గుర్తించండి.**
1. తెలంగాణ బయోడైవర్సిటీ పార్క్- గచ్చిబౌలి
2. కొండాలక్ష్మణ్ బాపూజీ ఉద్యానవన విశ్వవిద్యాలయం- ములుగు (సిద్దిపేట)
3. 5వ విడత హరితహారం కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వం అధికంగా చింత వృక్షాల పెంపునకు ప్రాధాన్యం ఇచ్చింది
4. ప్రాంతీయ అటవీ పరిశోధన కేంద్రం తెలంగాణలోని ధూళపల్లి

**48. 2019, సెప్టెంబర్ 17న ప్రధాని మోదీ సందర్శించిన బటర్‌ఫ్లై గార్డెన్ ఏ రాష్ట్రంలో ఉంది?**
1. రాజస్థాన్ 2. మధ్యప్రదేశ్
3. గుజరాత్ 4. కర్ణాటక

**49. దేశంలోని అతి చిన్న జీవావరణ కేంద్రం- ఏది?**
1. రాణ్ ఆఫ్ కచ్ (గుజరాత్)
2. పన్నా (మధ్యప్రదేశ్)
3. నీలగిరి (తమిళనాడు)
4. ది బ్రు సైకోవా (అసోం)

**50. సేవ్ నల్లమల్ల ఉద్యమం యురేనియం తవ్వకాల నిలిపివేతకు చెందిన నల్లమల అటవీ క్షేత్రం తెలంగాణలో ఏ జిల్లాలో విస్తరించింది?**



1. నాగర్ కర్నూల్ 2. నల్లగొండ
3. వనపర్తి 4. 1, 2

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 34.4 | 35.1 | 36.3 | 37.2 |
| 38.3 | 39.2 | 40.2 | 41.1 |
| 42.3 | 43.2 | 44.4 | 45.2 |
| 46.4 | 47.4 | 48.2 | 49.4 |
| 50.4 | | | |

**(ఫిబ్రవరి 5 తరువాయి)**

**37. కింది వాటిలో సరిగా సూచించిన అంశం కానిది ఏది?**
1. సిమ్లిపాల్-ఒడిశా
2. మానస- అసోం
3. నోక్రెక్- మేఘాలయ
4. దిబ్రూ సైకోవా-సిక్కిం

38. జతపరచండి.
1. జాతీయ అటవీ చట్టం — ఎ. 1972
2. ప్రాజెక్ట్ టైగర్ — బి. 1975
3. ప్రాజెక్ట్ ఎలిఫెంట్ — సి. 1992
4. ప్రాజెక్ట్ రైనో అండ్ క్రోకడైల్ — డి. 1973
5. వన్యమృగ సంరక్షణ చట్టం — ఇ. 1952

1. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి, 5-ఇ
2. 1-ఇ, 2-డి, 3-సి, 4-బి, 5-ఎ
3. 1-ఎ, 2-బి, 3-డి, 4-సి, 5-ఇ
4. 1-ఇ, 2-డి, 3-బి, 4-సి, 5-ఎ

**39. కింది వాటిలో 'ఛత్తీస్‌గఢ్' రాష్ట్రంలోని వన్య మృగ సంరక్షణ కేంద్రాలు ఏవి?**
1. గురు ఘాసి దాస్ సంరక్షణ కేంద్రం
2. అచనాక్మార్ సంరక్షణ కేంద్రం
3. కన్నెర్‌ఘాట్ జాతీయ పార్క్
4. పైవన్నీ

**40. సింధూ నది ఉపనదుల్లో భారతదేశ భూభాగంలో మాత్రమే ప్రవహించే ఉపనది?**
1. కర్ణ ప్రయాగ 2. బియాస్
3. రావి 4. సట్లేజ్

**41. 'కర్ణ ప్రయాగ' ఏ నదుల కలయికతో ఏర్పడుతుంది ?**
1. భగీరథ+అలకనంద
2. అలకనంద+ మందాకిని
3. అలకనంద+ పిండారి
4. అలకనంద+ విష్ణుగంగా

**42. గోదావరి నదికి చెందిన సరైన అంశం ఏది?**
1. దేశంలో అతి పురాత నదిగా పిలువబడుతున్నది
2. వృద్ధ గంగా/ దక్షిణ గంగా/ ఇండియా రైన్ నదిగా పిలువబడుతున్నది
3. గోదావరి పరీవాహక ప్రాంతం మహారాష్ట్రలో అధికంగా విస్తరించి ఉంది
4. గోదావరి నదిలో కలిసే అతిపెద్ద ఉపనది మంజీరా

1. 1, 2 2. 1, 2, 4
3. 1, 2, 3, 4 4. 2, 4

**43. జంషెడ్‌పూర్ పట్టణం ఏ నది ఒడ్డున కలదు?**
1. సువర్ణ రేఖ 2. చంబల్
3. గోమతి 4. సరయు

**44. దేశం/ఆసియాలో ఎత్తయిన 'జోగ్ జల పాతం' ఏ నదిపై ఉంది?**
1. శరావతి 2. పెరియార్

## గ్రూప్-1 ప్రత్యేకం
### జనరల్ ఎస్సే

3. నర్మద 4. కావేరి

**45. హరిజన/ చెర్నోజెమ్ నేలలుగా పిలిచే నేలలు ఏవి?**
1. ఎర్ర నేలలు 2. నల్లరేగడి నేలలు
3. ఒండ్రు నేలలు 4. లాటరైట్ నేలలు

**46. పర్వత ప్రాంతాల్లో మృత్తికా క్రమక్షయానికి కారణం?**
1. పశువుల మేత 2. అటవి నిర్మూలన
3. పోడు వ్యవసాయం 4. పైవన్నీ

**47. కింది వాటిని జతపరచండి.**
1. జూమ్ వ్యవసాయం — ఎ. రాజస్థాన్
2. బేవార్ వ్యవసాయం — బి. ఆంధ్రప్రదేశ్/ తెలంగాణ
3. పోడు వ్యవసాయం — సి. మధ్యప్రదేశ్
4. వాల్రా వ్యవసాయం — డి. అసోం/ ఈ శాన్య రాష్ట్రాలు

1. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
2. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి
3. 1-డి, 2-సి, 3-ఎ, 4-బి
4. 1-ఎ, 2-సి, 3-బి, 4-డి

**48. కింది వాటిలో సరికానిది?**
1. నీలి విప్లవం-చేపలు
2. శ్వేత విప్లవం-పాలు
3. బ్రౌన్ విప్లవం- ఎరువులు
4. ఎపికల్చర్-తేనెటీగలు

**49. దేశంలో మొదటి అణు రియాక్టర్ ఏది?**
1. కామిని 2. అప్సర
3. కాక్రపార 4. అల్వేర్

**50. దేశంలోని మొదటి జల విద్యుత్ కేంద్రం ఏది?**
1. జేగురుపాడు 2. శివసముద్రం
3. శ్రీశైలం 4. నాత్పా జాక్రీ

**సమాధానలు**

| | | | |
|---|---|---|---|
| 37.డి | 38.బి | 39.డి | 40.బి |
| 41.సి | 42.సి | 43.ఎ | 44.ఎ |
| 45.బి | 46.డి | 47.ఎ | 48.సి |
| 49.బి | 50.బి | | |

ఆంజనేయులు
ఫ్యాకల్టీ
ఏకేఆర్ స్టడీ సర్కిల్

## ఫిస్కల్ హెల్త్ ఇండెక్స్ 2025

- 2022-2023 ఆర్థిక సంవత్సరంలో దేశంలోని 18 పెద్ద రాష్ట్రాల్లో ఆర్థిక స్థితి గతులను విశ్లేషిస్తూ రాష్ట్రాల ఆర్థిక ఆరోగ్య సూచిక (ఫిస్కల్ హెల్త్ ఇండెక్స్-FHI) 2025 పేరుతో ఓ నివేదికను 16వ ఆర్థిక సంఘం అధ్యక్షుడు డా.అరవింద్ పనగారియా, నీతిఆయోగ్ ఉపాధ్యక్షుడు సుమన్‌బేరి, సీఈఓ బీవీఆర్ సుబ్రహ్మణ్యం సంయుక్తంగా విడుదల చేశారు.
- కాగ్, ఆర్బీఐతో పాటు వివిధ సంస్థల ద్వారా సేకరించిన సమాచారం ఆధారంగా నీతి ఆయోగ్ ఈ నివేదికను రూపొందించింది.
- వికసిత్ భారత్ @2047 లక్ష్యాన్ని సాధించేందుకు ఈ నివేదిక కీలకం.
- ఈ నివేదిక ఐదు కీలక అంశాల ఆధారంగా దేశంలోని 18 ప్రధాన రాష్ట్రాల ఆర్థిక ఆరోగ్య పరిస్థితిని అంచనా వేస్తుంది. అవి:

1. ఖర్చుల నాణ్యత (Quality of Expenditure),
2. ఆదాయ సమీకరణ (Revenue Mobilisation),
3. ఆర్థిక హేతుబద్ధత (Fiscal Prudence),
4. రుణసూచిక (Debt Index)
5. రుణ స్థిరత్వం (Debt Sustainability)

మీకు తెలుసా?

ఈ ఇండెక్స్‌లో తొలి మూడుస్థానాల్లో నిలిచిన రాష్ట్రాలు:
- ఒడిశా (67.8 శాతం స్కోరు), ఛత్తీస్‌గఢ్ (55.2 శాతం స్కోరు), గోవా (53.6 శాతం స్కోరు).
- మొత్తం 18 రాష్ట్రాలకు తెలంగాణ 43.6 స్కోరుతో 8వ స్థానంలో నిలిస్తే, ఆంధ్రపదేశ్ మాత్రం 20.9 స్కోరుతో 17వ స్థానంలో, 10.7 స్కోరుతో పంజాబ్ 18 వ స్థానంలో నిలిచాయి. ఆంధ్రపదేశ్, హర్యానా, కేరళ, పశ్చిమ బెంగాల్, పంజాబ్ రాష్ట్రాలు ఆర్థిక సవాళ్లను ఎదుర్కొంటున్నాయని, ఈ రాష్ట్రాలకు పెద్దఎత్తున చేయూతను అందివ్వాలని సూచించింది.